# ప్రజాశక్తి

శుక్రవారం 2 మే 2025 5

శ్రీ సత్యసాయి

ధర్మవరంలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన

# అన్నింటా కార్మికు(మే)డే..!

- ◆ జిల్లాలో ఘనంగా మేడే వేడుకలు
- ◆ వాడవాడలా రెప రెపలాడిన ఎర్రజెండా
- ◆ కార్మికుల ప్రదర్శనలు
- ◆ పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలపై ఆగ్రహం

**చమట చుక్కని చిందించి సమాజాభివృద్ధిలో ముందుండేది కార్మికుడే అని వామపక్ష, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గురువారం నాడు మేడే వేడుకలు అన్ని ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. సిపిఎం, సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎర్ర జెండాలను ఎగురవేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని మేడే సందర్భంగా నినదించారు. కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పికొట్టేందుకే ఐక్య పోరాటమే మార్గమని నాయకులు పిలుపునిచ్చారు.**

హిందూపురం పట్టణంలో సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన చేస్తున్న కార్మికులు

## మేడే స్ఫూర్తితో పోరాడుదాం

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్రా మాల్యద్రి

**ప్రజాశక్తి-హిందూపురం**

కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలపై మేడే స్ఫూర్తితో పోరాటం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్రా మాల్యద్రిలు పిలుపునిచ్చారు. సిఐటియు అనుబంద సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో మేడు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్మికులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ముందు మేడే జెండాను ఈఎస్.వెంకటేష్, ఎమ్మెల్యే బాలయ్య పీఏ వీరయ్య, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులతో కలిసి మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా కార్మిక హక్కులపై తీవ్రదాడికి పాల్పడుతోందని, దీనివల్ల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తాయని వీటిని తిప్పికొట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహించే కార్మికులను మున్సిపల్ శాఖ తరపున ఘనంగా సన్మానించారు. అక్కడి నుంచి కార్మికులు ఇందిరా పార్కు చేరుకుని అక్కడి నుంచి పట్టణంలో కార్మిక ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్.వెంకటేష్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్రా మాల్యద్రి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్‌పి శ్రీనివాసులు పాల్గోన్నారు. ప్రదర్శనలో భాగంగా అంబేద్కర్ సర్కిల్ మానవహారంగా ఏర్పడి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతు కార్మికుల శ్రమను దోపిడీ చేయడం ద్వారానే పెట్టుబడిదారులకు సంపద పెరుగుతుందని అన్నారు. దేశంలో పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులు చట్టాలపై దాడి చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి కార్మిక వ్యతిరేక చర్యలను ఐక్య పోరాటాల ద్వారా తిప్పకొట్టాలని పిలుపునిచ్చారు. మే 20వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, సీనియర్ నాయకులు రాజప్ప, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి జగదీష్, మల్లి, ఆనంద్, రామచంద్ర, చంద్ర, పరమేష్, సిఐటియు పట్టణ కో కన్వీనర్ రామకష్ణ, ఫ్రీ కార్టు బి యూనియన్ నాయకులు నందీశ్వర, బైలప్ప, శివకుమార్, నాగిరెడ్డి, లక్ష్మయ్య, రామకష్ణ, ఆశ వర్కర్స్ యూనియన్ మమతమ్మ, అలివేలమ్మ, బీబీజాన్, జబీనా, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు అరుణ, సెక్టర్ లీడర్స్, శైలమ్మ, నాగమ్మ, టాటా ఏసీ యూనియన్ మోహన్, శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ అమాలి యూనియన్ రెహమాన్, ఇర్ఫాన్, అస్లాం, ఆదినారాయణ, కార్మికులు పాల్గొన్నారు. తుమకుంట పారిశ్రామిక వాడలో జరిగిన కార్యక్రమంలో ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు, చైతన్య గంగి రెడ్డి పాల్గొని ఎర్రజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తుమకుంట కార్మిక సంఘం అధ్యక్షులు రవి కుమార్, పి.బాబు, దేవరాజు, మూర్తి, చిన్నప్పయ్య పాల్గొన్నారు.

హిందూపురంలో సిఐటియు జెండా ఆవిష్కరణ

# పుట్టపర్తిని మరింత అభివృద్ధి చేద్దాం : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర

**ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్**

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిని మరింత అభివృద్ధి చేద్దామనిఅందుకు అధికారులు సహకరించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల వేడుకల ఏర్పాట్లు ,పుట్టపర్తి నగర అభివృద్ధి పనులపై గురువారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పుట్టపర్తి సుందరీకరణ పనులపై కాకినాడ నుంచి వచ్చిన ఆర్కిటెక్ ఇంజనీర్ గణేష్ ,టూరిజం జిల్లా అధికారి నర్సయ్య , ఇన్‌ఛార్జి తహశీల్దార్ కళ్యాణ్ ,ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ్ రెడ్డి , డిఈ గంగాధర్ , మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద ఇతర శాఖల అధికారులతో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టపర్తి నగరాన్ని సుందర పట్టణంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ ఏడాది నవంబర్ 23న జరిగే బాబా శతజయంతోత్సవాల నాటికి పుట్టపర్తి నగరంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యంగా రూ 105 కోట్లతో చిత్రావతి రోడ్డు విస్తరణ తో పాటు నదీ పరివాహక ప్రాంతంలో అత్యంత సుందరీకరణ పనులు త్వరగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో సుమారు రూ. 167 కోట్లతో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అది త్వరగా మంజూరు అయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబు తో పాటు పురపాలక శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్తానని వెల్లడించారు. పుట్టపర్తి నగర ప్రధాన రహదారులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రహదారులన్నీ అందంగా తీర్చిదిద్దే విధంగా ఆర్ అండ్ బి శాఖ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి వాటికి అవసరమయ్యే నిధుల కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు .అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో ప్రసాదం ప్రాజెక్టు కింద రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పుట్టపర్తి నగర అభివృద్ధికి సుమారు రూ. 864 కోట్ల నిధులు అవసరమవుతాయని ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కేంద్ర ,రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. సత్య సాయి ట్రస్ట్ సహకారంతో బాబా శతజయంతి వేడుకలకు పుట్టపర్తి నగర అభివృద్ధి తో పాటు వివిధ అభివృద్ధి పనులు త్వరగా జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు. శిల్పారామంలో చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటుతోపాటు మున్సిపల్ పరిధిలోని పుడా ఆధ్వర్యంలో కొనసాగుతున్న 14 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రధాన రహదారులపై మహాత్ముల విగ్రహాల ఏర్పాటు ,ఇండోర్ స్టేడియం మ్యూజియం, అదనపు మరుగుదొడ్లు త్రాగునీరు ఏర్పాటుకు ఆయా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతిపాదనలు పంపాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు పుట్టపర్తి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, టిడిపి యువ నాయకులు పట్టణ కౌన్సిలర్ లక్ష్మీపతి, రామారావు, గంగాధర్ నాయుడు, సామకోటి ఆదినారాయణ, మాజీ చైర్మన్ బీసీ గంగన్న, బెస్త చలపతి, సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, పైపల్లి శ్రీధర్ చౌదరి, భద్రీ, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దోబీఘాట్ నిర్మించండి

నీటిగుంతలో బట్టలు శుభ్రం చేస్తున్న రజకులు

**ప్రజాశక్తి - తనకల్లు**

మండల కేంద్రంలోని రజకుల సౌకర్యార్థం దోబీఘాట్ నిర్మించాలని రజకులు కోరుతున్నారు. దాదాపు 70 కుటుంబాలకు చెందిన రజకులు కులవృత్తి చేసుకుంటూ దశాబ్దాలనుండి జీవనం సాగిస్తున్నారు. మండల కేంద్రానికి సుమారు 5 కిలోమీటర్ల దూరంలో గల పాపాగ్ని నదికి పోయి బట్టలు శుభ్రం చేస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా చుట్టుపక్కల పల్లెలలో గల చెరువులకు వెళ్లి బట్టలు శుభ్రం చేస్తున్నామని తెలిపారు. అప్పట్లో తమ సమస్యను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణం స్పందించి మండల కేంద్రంలోని చాకలి మాన్యంలో 2010 సంవత్సంలో బోరు వేయించి నీటి తొట్టె కట్టించి బట్టలు ఉతకడానికి ఒక గుంతను తవ్వించారన్నారు. కాల క్రమేణా తొట్టె శిథిలమైపోయిందని, ప్రస్తుతం ఒక మడుగు లాగా ఉన్న గుంతలోనే చాలా రోజులుగా నిల్వ ఉన్న నీళ్లలోనే బట్టలు ఉతుకుతున్నామని చెప్పారు. ఇప్పటి తమ సమస్యకు ఎమ్మెల్యే స్పందించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న రెండుబోర్లలో ఒకటి మాత్రమే పనిచేస్తోందని రెండోదానికి కూడా మోటరు బిగించి ఉపయోగంలోకి తేవాలని కోరారు. అదే విధంగా ఇక్కడ నీటి తొట్టెలు, ఉతకడానికి బండలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. చాకలి మాన్యంలో శ్మశానవాటిక ఉందని, దానికి చుట్టూ ప్రహరీ నిర్మిస్తే తమ మాన్యం భూమి అన్యాక్రాంతం కాకుండా ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. గ్రామానికి చెందిన రజకుడు ఎగవిండ్ల నారాయణ మాట్లాడుతూ వేసవి కాలం కాబట్టి నీరు తక్కువగా వస్తోందని,ఇక్కడే మరో బోరు ఉందని దానికి మోటర్ బిగిస్తే ఇబ్బంది ఉండదని అన్నారు. దిగవిండ్ల నాగలక్ష్మి మాట్లాడుతూ తమ కుటుంబం మొత్తం రజక వృత్తి చేసుకుని జీవనం చేస్తున్నామన్నారు. తమ పిల్లలను చదివించుకుంటూ ఇక్కడే కులవృత్తి చేసుకుంటూ ఉన్నామన్నారు. చాకలిమాన్యంలో నీటి తొట్టెలు, దోబీఘాట్ నిర్మిస్తే తమకు అనుకూలంగా ఉంటుందని అన్నారు.

# పౌర సన్మానానికి పకడ్బందీ ఏర్పాట్లు

**ప్రజాశక్తి-హిందూపురం**

హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న సందర్భంగా ఈ నెల 4వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పౌర సన్మానం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న, స్థానిక టిడిపి నేతలతో కలిసి మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. వాహనాలు లోపలికి అనుమతించడం, సభా వేదిక, సాంస్కృతికకార్యక్రమాల నిర్వహణ, వివిఐపిల వేదిక, పార్కింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. సన్మాన వివరాలు తదితర అంశాలపై మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, డాక్టర్ సురేంద్ర, బాలాజీ, శ్రీనివాసరావులతో చర్చించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, ఎమ్మెల్యే పౌర సన్మానం కోసం హిందూపురం నియోజకవర్గం నుండే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి అధిక సంఖ్యలో రానుండటంతో అందుకు అనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, జనార్ధన్, ఆంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ జేవి అనిల్ కుమార్, టిడిపి నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంజిఎం మైదానాన్ని టిడిపి నేతలతో కలిసి పరిశీలిస్తున్న జిల్లా ఎస్‌పి, డిఎస్‌పిలు

# భ్రమల్లో బతుకుతున్న జగన్ : కందికుంట

**పజాశక్తి - కదిరి టౌన్**


పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే, తదితరులు

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భ్రమల్లో జీవిస్తున్నారని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఎద్దేవా చేశారు. పట్టణంలోని 28 వార్డులో గురువారం నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే స్థానిక విలేకరులతో మాట్లాడారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు ప్రజల్ని మభ్యపెట్టారనిప్రస్తుతం అదే తరహాలో మళ్లీ అధికారంలోకి వస్తానని జగన్ భ్రమల్లో ఉన్నారని అన్నారు. 2019లో వైసిపి అధికారంలోకి రాగానే ప్రజా రాజధాని అమరావతిని పురిట్లోనే చంపేశారని విమర్శించారు. 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అందరి సహకారంతో ప్రపంచస్థాయి అత్యున్నత రాజధానిని నిర్మించుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, మహిళా నాయకురాలు పర్వీన్ భాను , టిడిపి పట్టణాధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, స్థానిక నాయకులు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గడ్డిని తొలగిస్తున్న విద్యార్థినులు

## విద్యార్థుల శ్రమదానం

**ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్**

పుట్టపర్తిలో చిత్రావతి నది సుందరీకరణ పనుల్లో ఈశ్వరమ్మ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వారం రోజుల నుంచి నదిలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తూ పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను చాటుతున్నారు. వీలైనంతవరకు పుట్టపర్తి సమీపంలో నదీ పరివాహక ప్రాంతమంతా శుభ్రం చేయాలన్న సంకల్పంతో 31 మంది విద్యార్థులు ఏకమై చీపుర్లు చేతపట్టి చెత్తాచెదారం తొలగిస్తున్నామన్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం

పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న న్యాయమూర్తి, తదితరులు

## జిల్లా అదనపు న్యాయమూర్తి కంపల్లె శైలజ

**ప్రజాశక్తి-హిందూపురం**

ప్రజా సంక్షేమం కోసం వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు అందజేస్తున్న సేవలు ప్రశంసనీయమని, అందులో పురపాలక సంఘాల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం అని స్థానిక అదనపు జిల్లా న్యాయమూర్తి కంపల్లె శైలజ పేర్కొన్నారు. స్థానిక లోక్ అదాలత్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని ఇందిరా పార్కులో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతు కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల ఆయా చట్టాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని, కార్మిక నాయకులు ఆయా చట్టాలపై కార్మికులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. వివిధ రంగాల్లోని కార్మికులు ప్రజా సంక్షేమం కోసం అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. అందరు చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఉత్తమ పారిశుధ్య సేవలు అందించిన ముగ్గురు కార్మికులను ఈసందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జెడ్‌పి శ్రీనివాసులు, ఈఎస్ వెంకటేష్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు నాగరాజు రెడ్డి, సుదర్శన్, సిద్దు, కళావతి, సంతోషి కుమారి, సతీష్, ఉదయ్ సింహారెడ్డి, ఈశ్వరప్ప, అబ్దుల్లా, సందీప్, రసూల్ బీ, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, శారద తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు పరిగి క్రీడాకారిణి

విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు

**ప్రజాశక్తి - పరిగి**

ఇటీవల హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్ బాలికల రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు గుంటూరు జిల్లాలోని తెనాలి పట్టణం నందు ఏప్రిల్ 25,26 తేదీలలో జరిగాయి. ఈ పోటీలకు పరిగి ఉన్నత పాఠశాల కి చెందిన ఏడుగురు విద్యార్థినులు హర్షవల్లి గంగమ్మ వర్షిత ప్రవళిక రమ్య భవ్య సౌమ్య ఎంపిక అయినట్లు పిడి వినోద్ కుమార్ తెలిపారు. వీరు మన ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించగా ఈ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హర్షవల్లి జాతీయ స్థాయి కి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ క్రీడాకారిణి మైసూరులోని శ్రీరంగపట్నంలో జరిగే 39వ సబ్ జూనియర్స్ జాతీయ హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటుందని చెప్పారు.

ప్రజాశక్తి
www.prajasakti.com



## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్**

బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులు మీదుగా గురువారం అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 17 లక్షల 73 వేలు రూపాయల చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజాశక్తి - గుడిబండ**

మండలంలోని మైనగానపల్లి గ్రామానికి చెందిన ఓ నిరుపేద దళితుడు మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబ కుటుంబ పోషణ ఇబ్బందిగా మారడంతో ఆ కుటుంబానికి అదే గ్రామానికి చెందిన జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వరప్రసాద్ ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా మైనగనపల్లి గ్రామానికి చెందిన దళిత రామకృష్ణ అనే వ్యక్తి మతి చెందడంతో అతని కుటుంబానికి 3000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడమే గాక రామకృష్ణ కుమార్తెను ఇంటర్మీడియట్ పూర్తి అయ్యేవరకు తానే బాధ్యతలు తీసుకొని చదివిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత కంటివైద్య శిబిరం

**ప్రజాశక్తి - పావగడ**

హెల్ప్ సొసైటీ, సేవా ట్రస్ట్, మరియు శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో గురువారం తాలూకాలోని తిరుమణి గ్రామంలో ఉచిత కంటి చికిత్స శిబిరం కార్యక్రమం నిర్వహించారు. శిబిరంలో 130 మందికి పరీక్షలు నిర్వహించి 75 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి సూపర్‌వైజర్ హరీష్, మానం శశికిరణ్, క్యాంపు ఇన్‌ఛార్జ్ పవిత్ర, సేవా ట్రస్టు గైడ్ సంధ్య పాల్గొన్నారు.

## నీటి తొట్టెల నిర్మాణ పనులు పరిశీలన

**ప్రజాశక్తి - ధర్మవరం రూరల్**

మండలంలోని తుమ్మల పంచాయతీలో ఉపాధి పథకం కింద చేపట్టిన నీటితొట్టెల నిర్మాణ పనులను ఎంపిడిఒ సాయిమనోహర్ గురువారం పరిశీలించారు. నాణ్యత గురించి పరీక్షించారు. ఈ కార్యక్రమలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీతో పశువుల దాణా

**ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు**

పశుసంవర్థక శాఖ ద్వారా 50 శాతం సబ్సిడీతో దాణా పంపిణీ చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందనిపశు వైద్య అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక పశు వైద్యశాలలో ఆయన మాట్లాడుతూ ఒకటవ తేదీ పశువుల దాణా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రేషన్ కార్డ్ ఉన్నవారికి 50 కేజీల ఒక్క బ్యాగ్‌కు రూ. 555 చెల్లించి పశువైద్యశాలలో ఆన్‌లైన్ చేయించాలన్నారు. భారత్ పశుధన్ యాప్ లో రైతు పేరు నమోదై ఉండాలన్నారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రథోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

**ప్రజాశక్తి -ధర్మవరం రూరల్**

పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో నిర్వహించే రథోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అడహాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ తెలిపారు. ఈనెల 4వ తేదీ నుండి 14వ తేదీ వరకు వివిధ కార్యక్రమాల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం

**ప్రజాశక్తి - కదిరి టౌన్**

ఆర్డీటీ, జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 3న శనివారం నుండి కదిరి ఎస్ టి ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్నట్లు ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ కోచ్ నజీర్,కదిరి మండల క్రికెట్ సంఘం సభ్యులు తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు డిగ్రీ కళాశాల మైదానం వద్ద తమ పేర్లు నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు.

## క్రికెట్ టోర్నీ ప్రారంభం

**ప్రజాశక్తి - చిలమత్తూరు**

స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు పొందిన సందర్భంగా మండలంలోని కోడూరు కనిశెట్టిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న 'బాలయ్య ప్రీమియర్ లీగ్ – సీజన్ 1' క్రికెట్ టోర్నమెంట్‌ను టీడీపీ కన్వీనర్ రంగారెడ్డి, ఎస్‌సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకిరి గంగాధర్ గురువారం ప్రారంభించారు. విజేతకు రూ.30 వేలు రన్నరప్‌కు రూ.15 వేలు బహుమతులు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడలు యువతలో పోటీ తత్వం, నాయకత్వం పెంపొందిస్తాయని కన్వీనర్ రంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పందిపర్తి గంగాధర్, మాజీ ఎంపీటీసీలు సూర్యనారాయణ, ప్రవీణ్ కుమార్, లింగప్ప, మాజీ వైస్ ఎంపీపీ నాగార్జున, మీ సేవ సూరి, అరటికాయ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, ANANTHAPURAMU**

**O.S. No:823/2024**

**Between:**
S.Kamal Basha ...**Plaintiff**
**And**
Syed Khizrath Shazia ...**Defendant**

**NOTICE TO DEFENDANT**

**To,**
Syed Khizrath Shazia W/o S.Kamal Basha, D/o S.Saif-ul-Haque, aged 27 years, Muslim, D.No:26-4-14/A, Chaitanya Nagar, Hindupur Town, Sri Satya Sai District.

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము పై కోర్టు వారు 14-05-2025వ తేది నాటికి వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయంగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని యెడల పై కేసు మీ పరోక్షము నందు తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

**V.BHARADWAJA PADMANABHA TEJA**
**Advocate, Anantapuramu.**
**Cell: 9700713342**

# ఘనంగా మేడే వేడుకలు

కదిరిలో జెండా ఆవిష్కరణలో నాయకులు

పెనుకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

సోమందేపల్లిలో జెండా ఆవిష్కరణలో నాయకులు

**ప్రజాశక్తి - కదిరి టౌన్**

కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకు ఉద్యమిద్దామనిసిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జిఎల్ నరసింహులు పిలుపునిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో కదిరి పట్టణంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, ఆశ వర్కర్స్ యూనియన్, సివిల్ సప్లై హమాలీ యూనియన్, వ్యవసాయ పరిశోధన కేంద్రం కార్మిక సంఘం, బీసీ వెల్ఫేర్ హాస్టల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు చేపట్టారు. ఈ కార్యక్రమాలలో సిఐటియు నాయకులు జి.ఎల్ నరసింహులు, సాంబశివ, జగన్, రామ్మోహన్, ముస్తాక్, బాబ్జాన్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుపాల్, బాలకష్ణ, జనార్థన్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు మాబున్నీసా, సుజాత, సువర్ణ ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు అంజినమ్మ బిసి వెల్ఫేర్ హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నిర్మల, శివప్రసాద్ ఐద్వా మహిళా సంఘం నాయకురాలు శాంతిభాయి, కాంతమ్మ, వ్యవసాయ పరిశోధన కేంద్రం కార్మిక సంఘం నాయకులు పద్మావతి, ఫాతిమా, కష్ణనాయక్ సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు ఫకద్దిన్, శివ తదితరులు పాల్గొన్నారు.

**మడకశిర :** పట్టణంలో ఎంపీపీ ఎస్‌కెపిలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. మాలింగప్ప,.మూడ్లగిరియప్ప ఆధ్వర్యంలో సీనియర్ కామ్రేడ్ .ఓబన్న మేడే ఆవిష్కరణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు భూతన్న, జిల్లా కార్యదర్శి నరసింహప్ప, నాయకులు ఈశ్వర్, వెంకటరమణ, నంజప్ప, కదరన్న, సురేష్ పాల్గొన్నారు.

**గోరంట్ల :** గోరంట్ల మండలంలోని పాలసముద్రం క్రాస్ వద్ద సిపిఎం కాలనీ నందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే నిర్వహించడం జరిగింది. ఇళ్ల స్థలాల సాధన కమిటీ సభ్యులు అచ్చమ్మ , వెంకట లక్ష్మమ్మ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న , జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత, కొండా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని టిడిపి సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో హమాలీ వర్కర్స్ కు బట్టలు స్వీట్స్ పంపిణీ చేశారు.

**పెనుకొండ :** శ్రమ చేద్దాం..శ్రమను గుర్తిద్దాం..శ్రమను గౌరవిద్దాం అనే నినాదంతో కార్మికులు ముందుకుసాగాలని సిపిఎం నాయకులు హరి అన్నారు. గురువారం పట్టణంలో సిఐటియు అనుబంధ సంఘాలు మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి సివిల్ సప్లై గోడౌన్, సిఐటియు కార్యాలయం, నగర పంచాయతీ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హరి, బాబావలి, నాగరాజు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ బావమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ రాజేశ్వరి, సిఐటియు నాయకులు మహబూబ్ బాషా, ఆరిఫ్, భవన నిర్మాణ సంఘం నరసింహ, తిప్పన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వెంకటేష్, ఆటో యూనియన్ తిప్పన్న కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**పరిగి :** కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే కార్మికులంతా ఐక్యతతో ముందుకు వెళ్లాలని ఫ్రీ కాట్ మిల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జడ్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం పరిగి మండలంలోని కోడిగిన హళ్లి ఫ్రీ కాట్ బి మిల్లు వద్ద సిఐటియు కార్మిక జెండాను ఆవిష్కరించి మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రీ కాట్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి ,జయరాంరెడ్డి, నాగప్ప గోపాల్ ,శ్రీనివాసులు, శివకుమార్, రాయుడు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

**ధర్మవరం రూరల్ :** మేడే సందర్భంగా గురువారం ధర్మవరం ప్రభుత్వాసుపత్రి ముందు సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు జేవీ రమణ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ జయ చంద్ర రెడ్డి, జె వి వి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, చేనేత కార్మిక సంఘం నాయకులు ఎస్ హెచ్ భాష ,సి ఐ టి యు నాయకులు టి అయుబ్ ఖాన్, సి పి ఎం పట్టణ కార్యదర్శి మారుతీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

**నల్లచెరువు :** కార్మిక దినోత్సవాన్ని రైతుసంఘం, భవన నిర్మాణసంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, శ్రీరాములు, వెంకటస్వామి, చంద్రశేఖర్, మురాషా సాబ్, సోమశేఖర తదితరులు పాల్గొన్నారు.

**తనకల్లు :** స్థానిక బస్టాండ్ కూడలిలో గురువారం సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివన్న, రమణ, వేమన్న, చలపతి, భవన నిర్మాణ కార్మికులు డి. శ్రీనివాసులు, వెంకటేష్, శ్రీనివాసులు, హమాలి యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ, వెంకటరమణ, పంచాయతీ కార్మికులు రమణప్ప, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తచెరువు:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని సిఐటియు జిల్లా నాయకులు బ్యాళ్ల అంజి, విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా కమిటీ అధ్యక్షుడు ఓబిరెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అంకె ముత్యాలప్ప, సిఐటియు జిల్లా నాయకులు ప్రతాపరెడ్డి, సహకార సంఘం కార్యదర్శులు రామాంజనేయులు, బొజ్జప్ప, ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

**ముదిగుబ్బ :** మండల కేంద్రంలో నిర్వహించిన మే డే కార్యక్రమంలో సిపిఎం ,సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జెండా ఎగురవేశారు.

**బుక్కపట్నం :** మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక ఉద్యోగ సంఘాలు ర్యాలీ నిర్వహించి స్థానిక గనే నాయక్ స్తూపం వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రామకృష్ణ, హమాలీ స్టాక్ పాయింట్ జిల్లా కార్యదర్శి రామదాసు, సిఐటియు నాయకులు బ్యాల అంజి, ముత్యాలు, సుబ్బు, సుబ్రహ్మణ్యం, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

**గాండ్లపెంట :** స్థానిక గ్రామ సచివాలయం వద్ద హమాలీలు పారిశుద్ధ కార్మికులు రైతు సంఘం నాయకుడు తదితరులు జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజారెడ్డి, హమాలీలు కొండయ్య గంగన్న బయన్న పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

**బత్తలపల్లి :** బత్తలపల్లి లోని ఐసిడిఎస్ ఆఫీసు దగ్గర అంగన్వాడి కార్యకర్తలు కార్మికులు దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించారు సిఐటియు జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ దిల్షాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత ,అసంఘటిత రంగ కార్మికుల పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి వాసంతి, వసంత, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

**తలుపుల:** స్థానిక కోట అంగన్వాడి ఆవరణంలో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కార్మికుల కన్వీనర్ మహబూబ్ బాషా అంగన్వాడి యూనియన్ లీడర్ సుశీలమ్మ ఆశ కార్యకర్తల లీడర్ ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు ,అంగన్వాడి టీచర్లు ,ఆయాలు, ఆశ వర్కర్లు, హమాలీలు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**నల్లమాడ :** నల్లమాడ మండల్ సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో కార్మికుల మహిళ దినోత్సవం జరుపుకున్నారు. ర్యాలీగా వెళ్లి కొత్త బస్టాండ్ సర్కిల్ నందు జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల నాయకులు గోవిందు, మల్లికార్జున, రాజు, రామయ్య, తర్వాత అంగనవాడి కార్మికులు యూనియన్ నాయకులు కమలమ్మ, స్వర్ణలత, లక్ష్మీదేవి, పద్మ, రంగమ్మ, గాయత్రి,రమణమ్మ, తదితరులు పాల్గొనడం జరిగినది

**నంబులపూలకుంట:** మండల కేంద్రంలో పెడబల్లి రోడ్డు కూడలిలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని సిపిఎం,సిపిఐ,ఎఐటియుసి,రైతు సంఘం నాయకులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, రమణ, నాగిరెడ్డి, గంగులప్ప, ఆదిలక్ష్మమ్మ, గంగిరెడ్డి, సోమిరెడ్డి, నాగరాజు, బిబి, ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గుడిబండ :** మండలంలోని వివిధ గ్రామాల్లో అంగన్ కార్యకర్తలు, ఆటోయూనియన్ నాయకులు పంచాయతీ కార్మికులు ఉపాధి హామీ సిబ్బంది, గురువారం ఘనంగా కార్మిక దినోత్సవాన్ని జరుపుకున్నారు.

**రొద్దం :** రొద్దం అంబేద్కర్ విగ్రహం పక్కనే ఉన్న సిఐటియు జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, మండల నాయకులు పక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**సోమందేపల్లి :** మండల కేంద్రంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించారు. జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగప్ప, వెంకటేష్, అన్నమయ్య, లక్ష్మీనారాయణ, నాగభూషణ , బెస్త క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

**చిలమత్తూరు :** మండల కేంద్రంలో యుటిఎఫ్, సీఐటీయూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసులు, సుబ్రమణ్యం, సిపిఎం నాయకులు వెంకటేష్, రామచంద్ర, లక్ష్మీనారాయణ, అంగన్వాడి కార్యకర్తలు శోభ, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పుట్టపర్తి అర్బన్ :** సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమనిశాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. గురువారం మేడే సందర్భంగా మున్సిపల్ యూనియన్ కార్మికులు నిర్వహించిన సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, మాజీ చైర్మన్లు బెస్త చలపతి, పిసి గంగన్న, కమిషనర్ ప్రహ్లాద పాల్గొన్నారు. మున్సిపల్ యూనియన్ కార్మికుడు రామయ్య ద్వారా సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పైపల్లి గంగాధర్, పెడపల్లి బాబా, టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి సామ కోటి ఆదినారాయణ, గంగాధర్ నాయుడు, జయప్రకాష్, సురేష్ చౌదరి, కోటమి నాయకులు పలువురు కార్మికుల పాల్గొన్నారు.

# అమరావతికి తరలిన కూటమి నాయకులు

**ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్**

అమరావతి రాజధాని పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గం నుంచి కూటమి నాయకులు భారీగా తరలి వెళ్లారు. గురువారం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి ప్రత్యేక బస్సులలో బయలుదేరి వెళ్లారు. రాజధాని నిర్మాణ పనులను ప్రధాని మోడీ శుక్రవారం ప్రారంభించనున్న విషయం తెలిసిందే. ఈ నియోజకవర్గ నుంచి కూటమి నాయకులు బస్సులలో బయలుదేరి వెళ్లారు. నాయకులు రామాంజనేయులు, లక్ష్మీపతి, గంగాధర్ నాయుడు, మల్లీ రెడ్డి, విజయ్ కుమార్, మైలే శంకర్, మాజీ జెడ్పిటిసి లు పిట్ట ఓబులరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వలపు శ్రీనివాసులు, సాలక్క గారి శ్రీనివాసులు, పూల శ్రీనివాసులు, తదితరులు ప్రత్యేక బస్సులలో అమరావతికి బయలుదేరి వెళ్లారు.

**కొత్త చెరువు:** అమరావతి రాజధాని నిర్మాణ పనుల ప్రారంభోత్సవం ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా శుక్రవారం జరుగనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు తరలివెళ్లారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 మంది విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

**పెనుకొండ :** అమరావతి లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారీ బహిరంగ సభకు పెనుకొండ నియోజకవర్గ నుంచి ఐదు బస్సుల్లో కూటమి నాయకులు గురువారం వెళ్లారు. తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో బస్సులకు ఆర్డీవో ఆనంద్ కుమార్ జెండా ఊపి పంపారు. నియోజకవర్గం నుంచి 5 బస్సులలో 200 మంది కూటమి నాయకులు, రైతులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ తహశీల్దార్ శ్రీధర్, కన్వీనర్లు శ్రీరాములు, సిద్దయ్య, రాంపురం సర్పంచి శ్రీనివాసులు, మాజీ సర్పంచి అశ్వర్థ నారాయణ, రమణమ్మ చంద్రకాంతమ్మ, త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, కురబ నంజుండ, పులుగూర శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, చెంద్రాయుడు, సోము, జనసేన శ్రీదేవి, షమీ, వడ్డి నాగప్ప, వడ్డి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న ఆర్డీవో

## వితంతువులకు నూతన పింఛను అందజేత

**ప్రజాశక్తి - పరిగి**

పరిగి మండలంలోని పెద్దరెడ్డిపల్లి గ్రామంలో కురుబ అశ్వర్థప్ప అనే వ్యక్తి 15 రోజుల క్రితం మృతిచెందాడు. ఈ విషయాన్ని మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశాలు మేరకు అతని భార్య కురుబ వెంకట లక్ష్మమ్మకు టిడిపి తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నూతన పింఛను పంపిణీ చేశారు. భర్త మృతి చెందిన 15 రోజులకే ఇంటి వద్దకే పింఛను అందించడంతో వెంకటలక్ష్మమ్మ కూటమి నాయకులకు, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జులారెడ్డి, మంజునాథ్, హరికుమార్, బూత్ ఇన్‌ఛార్జి శివప్ప, లక్ష్మీనారాయణ,వాల్మీకి , అశోక్, రాజశేఖర్, మంజునాథ్, హరి, చాందు, గోపాల్, శంకరప్ప, జగదీష తదితరులు పాల్గొన్నారు.

పింఛను అందిస్తున్న టిడిపి నాయకులు ప్రవీణ్ రెడ్డి

## ఉచిత సామూహిక వివాహాలు

**ప్రజాశక్తి - గుడిబండ**

మండల పరిధిలోని పిసిగిరి గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త జయరామిరెడ్డి, పుట్ట లక్ష్మమ్మ ఆధ్వర్యంలో గురువారం 25 మంది జంటలకు సామూహిక వివాహాలు నిర్వహించారు. వధూవరులకు తాళిబొట్లు పెళ్లి దుస్తులు ఉచితంగా పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వధూవరులను జయరాంరెడ్డి దంపతులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నాగరాజు, స్థానిక జడ్పిటిసి భూతరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జయరాం రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మంగళసూత్రాలు అందజేస్తున్న దృశ్యం

## 93.99 శాతం పింఛన్లు పంపిణీ

**ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్**

జిల్లా వ్యాప్తంగా గురువారం పింఛన్ల పంపిణీ 93.99 శాతం జరిగిందని డిఆర్‌డిఎ పీడీ నరసయ్య తెలిపారు. ఉదయం 6 గంటలకే సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. మొత్తం 2,62,213 మంది పింఛను లబ్ధిదారులు ఉండగా మొదటి రోజు 2,46,462 మందికి పంపిణీ చేశామన్నారు. మిగిలినవారికి శుక్రవారం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## కొనసాగిన సిహెచ్ఒల నిరసన

**ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్**

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం హెల్త్ మిషన్ క్రింద పనిచేస్తున్న సిహెచ్ఒలు చేస్తున్న నిరసనలు గురువారం కొనసాగాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ముందు గంటల తరబడి నిరసనలు ఎండను సైతం లెక్కచేయక శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న స్పందించడం లేదని వారు వాపోయారు. ఈనేపథ్యంలో కళ్లు మూసుకుని నిరసన తెలియజేశారు. తమ డిమాండ్లు, ప్రభుత్వానికి అధికారులు పట్టవా అని ప్రశ్నించారు. నాలుగవ రోజైన గురువారం ధర్మవరం, పుట్టపర్తి, డివిజన్లలోని సిహెచ్ఒలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలూ అవసరం

**ప్రజాశక్తి-హిందూపురం**

పిల్లల విద్యాభివృద్ధికి మానవ వికాసానికి చదువుతో పాటు క్రీడలు అవసరమని హిందూపురం డీఎస్పీ కెవి. మహేష్ పేర్కొన్నారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని త్యాగరాజనగర్ లో ఉన్న మార్గదర్శి విద్యానికేతన్ నిర్వాహకులు కె.సాయికళ, కె.మాళప్పల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర మిల్క్ డైరీ వ్యవస్థాపకులు కె.అరుణ, సీవి నాగరాజు సౌజన్యంతో ఏర్పాటు చేసిన 37వ ఉచిత వేసవి బడులను డీఎస్పీ, వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు ప్రారంభించారు.

## చైతన్య యాత్రను విజయవంతం చేయండి

**ప్రజాశక్తి-సోమందేపల్లి**

ఈనెల 3వ తేదీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కి చేరుకోబోతున్న సీ పీ ఎస్ చైతన్య యాత్ర కార్యక్రమంలో సోమందేపల్లి మండల సీ పీ ఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయులు పాల్గొనాలని మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సజ్జరాయప్ప, శ్రీనివాసులు , ట్రెజరర్ గణేష్ కుమార్ నాయకులు రంగేష్ కుమార్, చంద్ర తెలిపారు. ఒక సంవత్సరం లోపు సిపిఎస్ కు మంచి పరిష్కారం చూపిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు, మంత్రి లోకేష్‌కు గారికి గుర్తు చేయడానికి చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## రేషన్ షాపులో చేతివాటం

### సోషల్ మీడియాలో పోస్టు చేశాడని యువకుడికి బెదిరింపులు

**ప్రజాశక్తి - చిలమత్తూరు**

మండల పరిధిలోని వీరాపురం పంచాయతీ హుస్సేన్ పురం ప్రభుత్వ డీలర్ షాపు (చౌకదుకాణం)లో చేతి వాటం ప్రదర్శించారు. ప్రతి లబ్ధిదారుడికి బియ్యం తూకం వేసే సమయంలో క్రింద బాగాన దాదాపు 2 కిలోలు వచ్చేలా బియ్యం సంచిలను వాడుతున్నారు. దీంతో లబ్ధిదారులు లబోదిబో మంటున్నారు. ఈ తంతంగాన్ని వీరాపురానికి చెందిన ఓ యువకుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో ఆ డీలర్ ఆ యువకుడిని దుకాణంలో బందించి పోన్ లాగేసుకొని నీ అంతు చూస్తా అంటూ బెదిరించారు. బాలయ్య నియోజకవర్గం లో ఇలా జరగడం బాదాకరమని పలువురు సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. కాగా విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి ఆ యువకుడి వారి నుండి విడిపించి సెల్ పోన్ ఇచ్చి పంపారు. ఈ విషయంపై సిఎస్ డీటీ శ్రీధర్ వివరణ కోరగా ఈఘటన తమ దృష్టికి రాలేదన్నారు.

# నేరాలు ఘోరాలు

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాశక్తి - బత్తలపల్లి**

మండలంలోని కోడేకండ్లకు చెందిన కురువ మల్లేష్(48) అప్పుల బాధతో గురువారం ఉదయం రైలు కిందపడి మృతి చెందాడు. మల్లేష్ చెన్నపట్నం రైల్వే స్టేషన్ ట్రాక్ పై మృతి చెంది ఉండడానికి గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రైల్వే సంఘటన స్థలానికి చేరుకుని మృతుని వివరాలు సేకరించారు. మతునికి భార్య ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

**ప్రజాశక్తి - బుక్కపట్నం**

మండల పరిధిలోని జానకంపల్లిలో గురువారం చెట్ల కింద సేద తీరుతున్న వృద్ధులను ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందాడు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన వృద్ధులు చెట్టు కింద కూర్చొని మాట్లాడుతుండగా బుక్కపట్నం గ్రామానికి చెందిన శ్రీరామ్ రెడ్డి బుక్కపట్నం నుంచి పుట్టపర్తికి ద్విచక్ర వాహనంలో వెళ్తు అతివేగంతో ఇద్దరు వృద్ధులను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో పోతన్న (80) అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రంగా గాయపడ్డ పెద్దన్నను పుట్టపర్తి సూపర్ హాస్పిటల్ తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపారు.

## బంగారం చోరీ

**ప్రజాశక్తి - ధర్మవరం రూరల్**

పట్టణ పరిధిలోని రేగాటిపల్లి రోడ్డు సమీపంలో గల డి ఎల్ ఆర్ కాలనీ కి చెందిన పోలా అశోక్ కుమార్ ఇంటిలో బంగారు చోరీ అయింది. కుటుంబసభ్యులు బుధవారం రాత్రి ఇంటి పైన పడుకుని ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటిలోకి ప్రవేశించి ఇంటిలో ఉన్న బీరువా తలుపులు పగలగొట్టి అందులో ఉన్న 12.50 గ్రాములు బంగారు అభరణాలు, పట్టుచీరలు ఎత్తుకెళ్లారని వాటి విలువ రూ. 52వేల ఉంటుందని బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రెండో పట్టణ సిఐ రెడ్డప్ప తెలిపారు.

## చేనేత కార్మికుడు మృతి

**ప్రజాశక్తి -ధర్మవరం రూరల్**

పట్టణంలోని వైస్సార్ కాలనీ కి చెందిన చేనేత కార్మికుడు సి, అశ్వర్థ నారాయణ (55) గురువారం ఉదయం గుండె పోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తం రెడ్డి తదితరులు అశ్వర్థనారాయణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియలు ఖర్చుల నిమిత్తం పదివేలరూపాయలను అందజేశారు.

## డాక్టర్ శంకరప్ప సేవలు మరువలేనివి

**ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్**

తెలుగుదేశం నాయకులు, డాక్టర్ శంకరప్ప చేసిన సేవలు మరువలేనివని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి మండల పరిధిలోని మామిళ్ళ కుంట క్రాస్ లో డాక్టర్ శంకరప్ప 17 వర్థంతి సందర్భంగా ఆయన సమాధికి శంకరప్ప కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకరప్ప తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శంకరప్ప బావమరిది విశ్వనాథ్, టిడిపి పట్టణకన్వీనర్ రామాంజనేయులు , రూరల్ మండల కన్వీనర్ విజయ్ కుమార్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి ,టీడీపీ యువ నాయకులు రామారావు, లక్ష్మీపతి శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి-హిందూపురం**

మహిళలు వృత్తిలో నైపుణ్యతను ప్రదర్శించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. హిందూపురం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు మోడల్ కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమినాయకులు పాల్గొన్నారు.